గణేశుడి సన్నిధి.. భక్తులకు పెన్నిధి



ఖైరతాబాద్ గణేశ్ వద్ద అమెరికా కాన్సులేట్ జనరల్ లూరా విలియమ్స్, కార్యాలయ ప్రతినిధులతో ఎమ్మెల్యే దానం నాగేందర్



భారీ గణపతి వద్ద బీజేపీ ఎంపీ డీకే అరుణ



గణపతి సేవలో ఎక్సైజ్ కోర్టు న్యాయమూర్తి శ్రీదేవి



ఫిలింనగర్‌లో అన్నదానం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, ముద్దంగుల శ్రీనివాస్

బంజారాహిల్స్/బోరబండ/వెంగళరావునగర్/ఎర్రగడ్డ/యూసు‌ఫ్‌గూడ, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): వినాయక నవరాత్రి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఫిలింనగర్ దైవసన్నిధానంలోని వినాయక ఆలయంలో ఉదయం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి ఆవరణలోని విజయ గణపతి ఆలయంలో గణపతి హోమం చేశారు. ఫిలింనగర్, గౌతంనగర్‌లోని మండపాల వద్ద నిత్య అన్నదానం చేస్తున్నారు.

నేడు నిమజ్జనాలు

అనేక మండపాల వద్ద నేడు అన్నదానం చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆదివారం ఐదో రోజు కావడంతో చిన్నపాటి నుంచి మధ్యశ్రేణి వినాయకుల నిమజ్జనాలు చేసేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో 27, జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో 22, ఫిలింనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో 19 వినాయక విగ్రహాలను నిమజ్జనానికి తరలించనున్నారు.



కృష్ణానగర్ సి బ్లాక్‌లో అన్నదానం చేస్తున్న బీఆర్ఎస్ నాయకుడు మాగంటి వజ్రనాథ్



బంజారానగర్ వినాయక మండపాన్ని సందర్శించిన మాజీ ఎమ్మెల్యే పి.విష్ణువర్ధన్‌రెడ్డికి జ్ఞాపిక ఇస్తున్న నిర్వాహకులు




శ్రీ నటరాజ కళా అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడు



బంజారాహిల్స్ రోడ్డు నెంబర్. 10 ఉదయ్‌నగర్‌లో ఏర్పాటు చేసిన తాండవ వినాయకుడు



ప్రకాశ్‌నగర్‌లో పూజలు చేసిన బేగంపేట ఏసీపీ గోపాలకృష్ణమూర్తి



ఫిలింనగర్ ఎంఆర్‌సీ కాలనీలోని ఐకాన్ యూత్ అసోసియేషన్ గణనాథుడు



బోరబండ నటరాజ్‌నగర్‌లో అమ్మవారి రూపంలో గణపయ్య



బంజారానగర్‌లో లక్ష్మీ తిరంగా యూత్ అసోసియేషన్ గణపతి వద్ద భక్తుల సందడి



బంజారాహిల్స్ రోడ్డు నెంబర్. 14లో శ్రీ మహావిష్ణువు రూపంలో విఘ్నేశ్వరుడు



రాజీవ్ నగర్‌లోని వినాయక మండపంలో మ్యూజిక్ పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేస్తున్న ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కిలారి మనోహర్, మోహన్‌రావు, బాపయ్య చౌదరి, బద్రుద్దీన్



బంజారాహిల్స్ రోడ్డు నెంబర్.12లో పూజలు నిర్వహించిన కాంగ్రెస్ నాయకుడు ధన్‌రాజ్ రాథోడ్



కళ్యాణ్ నగర్ వెంచర్ త్రీలో పూజలు చేస్తున్న మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, కాలనీ అధ్యక్షుడు నాగళ్ల నరసింహారావు, మల్లాది విజయలక్ష్మి, ముహసిన్ ఖురేషి, ఎర్ర కృష్ణకుమార్, సుబ్రహ్మణ్యం రాజు



మోడల్‌కాలనీలో కుంకుమ పూజ



జెక్‌కాలనీలో పూజలు చేసిన ఎస్ఆర్ నగర్ ఏసీపీ రాఘవేంద్రరావు, ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్‌రెడ్డి తదితరులు



నిమజ్జనం ఊరేగింపును ప్రారంభిస్తున్న కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్

కృత్రిమ బేబీ పాండ్ ఏర్పాటు



బేబీ పాండ్‌లో వినాయకుడిని నిమజ్జనం చేస్తున్న కార్పొరేటర్ దేదీప్య

వెంగళరావునగర్, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): వినాయక నిమజ్జనం కోసం జవహర్ నగర్ మైదానంలో కృత్రిమంగా బేబీ పాండ్‌ను ఏర్పాటు చేశామని సర్కిల్-19 డీఎంసీ రజనీకాంత్‌రెడ్డి తెలిపారు. సుమారు రూ.8లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన ఈ బేబీ పాండ్‌లో చిన్న, చిన్న వినాయక విగ్రహాలను నిమజ్జనం చేసుకోవచ్చని ఆయన తెలిపారు. విగ్రహాల నిమజ్జనం కోసం ప్రత్యేకంగా క్రేన్ ఏర్పాటు చేశామని తెలిపారు. శనివారం వెంగళరావునగర్ కార్పొరేటర్ దేదీప్య బీఆర్ఎస్ నాయకులతో కలిసి బేబీ పాండ్‌లో వినాయకుడిని నిమజ్జనం చేశారు.

భారీ గణపతి వద్ద ప్రసాదం పంపిణీ



మీడియా ప్రతినిధుల ప్రసాద పంపిణీలో పాల్గొని వితరణ చేస్తున్న హైకోర్టు న్యాయమూర్తి ఈవీ వేణుగోపాల్



ఖైరతాబాద్ గణపతి వద్ద జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్‌వీ కర్ణన్, ప్రియాంక దంపతులతో మీడియా ప్రతినిధులు

ఖైరతాబాద్, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): ప్రతి రోజూ లక్షలాది భక్తులు వచ్చే ఖైరతాబాద్ గణపతి వద్ద మీడియా ప్రతినిధులు వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో ప్రసాదం పంపిణీ చేశారు. శనివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు వచ్చిన భక్తులకు వరుసగా 21వ సంవత్సరం పులిహోర, తియ్యటి బూందీ, రవ్వ కేసరి, శనగలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి హైకోర్టు న్యాయమూర్తి ఈవీ వేణుగోపాల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎనర్జీ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్ దంపతులు, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్‌వీ కర్ణన్, ఐ అండ్ పీఆర్ ప్రత్యేక కమిషనర్ ప్రియాంక దంపతులు గణపతి వద్ద పూజలు చేసి ప్రసాదం పంపిణీ చేస్తున్న వారిని అభినందించారు. దీంతోపాటు ఖైరతాబాద్ గణేశ్ సమీపంలో అన్నదానం చేశారు. కార్యక్రమంలో మీడియా ప్రతినిధులు కె.శ్రీనివాస్, జి.ఉదయ భాస్కర్, మల్లన్న, హేమంత్ కొంగర, అద్విక్ వైకుంఠం, వి.శ్రీనివాస్, వినోద్ యాదవ్, అరవింద్ యాదవ్, వివేకానంద సేవా సమితి ప్రతినిధులు పాల్గొన్నారు.

ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలి



బలహీనవర్గాల కాలనీలో పాదయాత్ర చేస్తున్న శోభారాణి

బోరబండ/వెంగళరావునగర్, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని మహిళా సహకార అభివృద్ధి సంస్థ చైర్‌పర్సన్ బండ్రు శోభారాణి పిలుపునిచ్చారు. బోరబండ డివిజన్ బలహీనవర్గాల కాలనీలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను శనివారం ఆమె పర్యవేక్షించారు. బస్తీల్లో నెలకొన్న సమస్యలను పరిశీలించారు. ఆజమ్ నగర్, పెద్దమ్మగుడి నగర్, శిల్పి నగర్, విజయ్‌మేరీ బస్తీ, ప్రభుత్వ స్కూల్ తదితర ప్రాంతాల్లో ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ప్రజలకు వివరించాలని సూచించారు. కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ నాయకురాలు హబీబా సుల్తానా, పార్టీ డివిజన్ అధ్యక్షుడు అశోక్, నగర నాయకుడు కాసుల మహేశ్‌గౌడ్, ఎం.డి.యూసుఫ్, రవీందర్, చెన్నయ్య, సత్యనారాయణ, చీకోటి కవిత, లక్ష్మి, మున్ని, మహబూబ్ బీ, మున్నా, పాషా పాల్గొన్నారు. కాగా, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఇన్‌చార్జి మహ్మద్ అజారుద్దీన్ పిలుపునిచ్చారు. నియోజకవర్గ ఎస్సీ సెల్ చైర్మన్‌గా నియమితులైన బోడ రాంచందర్ ఆయనను కలిశారు. పార్టీని బూత్ స్థాయి నుంచి బలోపేతం చేయాలని అజారుద్దీన్ సూచించారని ఈ సందర్భంగా రాంచందర్ తెలిపారు.



అజారుద్దీన్‌ను కలిసిన రాంచందర్

అలరించిన కూచిపూడి నృత్య ప్రదర్శనలు

మాదాపూర్, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): కనువిందు చేసే నృత్యాలు చెవింపు చేసే సంగీతకులు ప్రేక్షకుల మదిని దోచుకున్నాయి. మాదాపూర్ లోని శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా శనివారం చెన్నై నుంచి వచ్చిన కూచిపూడి నాట్య కళాకారుడు దిలీప్ తన ప్రదర్శనలో శివస్తుతి, రాధికాకృష్ణ అష్టపది, ఆనంద తాండవం అంశాలను ప్రదర్శించి మెప్పించారు. మానస స్కూల్ అఫ్ డ్యాన్స్ ప్రణవి తుమ్మాటి శిష్య బృందం కూచిపూడి ప్రదర్శనలో అంబపరడకు, వినాయక కౌతం, మూషిక వాహన, బ్రహ్మాంజలి, ముద్దుగారేయే యశోద, ఇదిగో భద్రాద్రి, ప్లేట్‌పై నృత్యం, కుండపై నృత్యం, కృష్ణ శబ్దం అంశాలను రెయాన్స్, నాగ మానస, సహస్ర, పూర్వీక, సాయి అద్య, గాయత్రి, చక్రికా, హిమబిందు, దీపాంవిత, రిషిక మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.



కళాకారుల నృత్య ప్రదర్శన

ఉచిత వైద్య శిబిరం

యూసుఫ్‌గూడ, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): టీ-హోప్, గుడ్ సిటిజన్ కాన్సెప్ట్ స్కూల్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కిమ్స్ ఆస్పత్రి వైద్యులు సతీష్‌రెడ్డి, ఎం.సురేంద్ర కుమార్, రమణారెడ్డి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ అయూబ్ ఖాన్, రెడ్ క్రాస్ ప్రతినిధులు ఎన్.రమాదేవి, బి.సతీష్‌రెడ్డి, టీ-హోప్ ప్రతినిధి హిమాన్స్ చరణ్, ఎం.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రేషన్‌కార్డులు ఇవ్వాలి

బేగంపేట, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): అర్హులైన ప్రతీ ఒక్కరికి రేషన్‌కార్డులు వెంటనే మంజూరు చేయాలని కోరుతూ జిల్లా పౌరసరఫరాల అధికారి (డీఎస్‌ఓ) శ్రీనివాస్‌కు కాంగ్రెస్ నాయకులు నసీర్, ఆయూబ్, సిద్దిక్‌ఖాన్ శనివారం వినతిపత్రం అందజేశారు. సికింద్రాబాద్‌లోని పౌరసరఫరాల కార్యాలయంలో డీఎస్‌ఓను కాంగ్రెస్ నేతలు కలిశారు.



డా.పద్మావతికి చెక్కును అందజేస్తున్న లయన్స్ క్లబ్ ప్రతినిధులు

ప్రభుత్వ కళాశాలలకు చేయూత హర్షణీయం

బేగంపేట, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): స్వచ్ఛంద సంస్థలు ప్రభుత్వ కళాశాలల అభివృద్ధికి చేయూతనివ్వడం హర్షణీయమని బేగంపేట ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.పద్మావతి అన్నారు. బేగంపేట మహిళా డిగ్రీ కళాశాలలోని కంప్యూటర్ ల్యాబ్‌లో 30 టేబుళ్లు, 30 కుర్చీలు కొనుగోలు కోసం లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్-3208 ప్రతినిధులు రూ.2 లక్షల 28 వేల 920 విరాళం అందజేశారు. ఇందుకు సంబంధించిన చెక్కును క్లబ్ ప్రతినిధులు రాజు, విద్యాసాగర్‌రెడ్డి, దుర్గావాణి సురభి తదితరులు కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతికి శనివారం అందజేశారు.

నాలా సమస్య పరిష్కారానికి కృషి

యూసుఫ్‌గూడ, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): వెంకటగిరి, కృష్ణానగర్ డ్రైనేజీ, వరద కాల్వ సమస్యను నగర ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని మాజీ కార్పొరేటర్ గుర్రం మురళీగౌడ్ అన్నారు. శనివారం ఆయన వెంకటగిరి నాలా పనులను పరిశీలించారు. కార్యక్రమంలో టి.వినోద్ కుమార్, అబ్దుల్ ఖాదర్, మహ్మద్ గౌస్, ముత్యాల యాదగిరి, రాగిణి యాదయ్య, అరుణ్, వినయ్ పాల్గొన్నారు.

నిరుద్యోగులకు ఉచిత శిక్షణ


బోరబండ, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): భారత సూక్ష్మ, చిన్న, మధ్య తరహా మంత్రిత్వ శాఖ(ఎంఎస్ఎంఈ) రాంనగర్‌లోని శ్రీత్ ఎంటర్‌ప్రైజెస్‌లో జూట్ బ్యాగ్‌ల తయారీ, టైలరింగ్‌లో ఉచిత నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమం సెప్టెంబర్ 1 నుంచి 45 రోజులపాటు ఉంటుంది. కార్యక్రమంలో భాగంగా ప్రాక్టికల్, మార్కెటింగ్‌పై మార్గదర్శకత్వం, వ్యాపారం ప్రారంభించడంపై శిక్షణ ఇస్తారు. రిజిస్ట్రేషన్ కోసం 9494959108కు ఫోన్ చేయాలని నిర్వాహకులు సూచించారు. అర్హత 10వ తరగతి ఉత్తీర్ణత, వయసు 45 సంవత్సరాలలోపు ఉండాలని వారు పేర్కొన్నారు.



పదవీ విరమణ పొందిన ఉద్యోగులతో డాక్టర్ నగరి బీరప్ప

నిమ్స్ ఉద్యోగుల పదవీ విరమణ

నిమ్స్, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): నిమ్స్ ఆస్పత్రిలోని వివిధ విభాగాల్లో విధులు నిర్వహించిన పలువురు ఉద్యోగులు పదవీ విరమణ పొందారు. వీరిని నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ బీరప్ప శనివారం సత్కరించారు. పదవీ విరమణ పొందిన వారిలో డిప్యూటీ రిజిస్ట్రార్ వి.రాజ్యలక్ష్మి, అసిస్టెంట్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ వై.ఆశారాణి, సీనియర్ టెక్నికల్ ఆఫీసర్ ఎం.మల్లికార్జున్, ల్యాబ్ టెక్నీషియన్ విన్నకోట సన్యాసిరాజు, నర్సింగ్ ఆఫీసర్లు కోదాటి కోటేశ్వరమ్మ, రామసింగు రమణమ్మ, సుజన ఉన్నారు. కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ శాంతివీర్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ దయాకర్, ఏఎన్ జ్యోతి శైలజ, పీఆర్‌వో సత్యగౌడ్, ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, భరత్ భూషణ్ తదితరులు పాల్గొన్నారు.



ట్రోఫీలతో క్రీడాకారులు

టెన్నిస్ విజేతలు స్నిగ్ధ, విరాజ్

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): రాజా నరసింహారావు స్మారక ఐటీఎఫ్ జూనియర్స్ అండర్-18 టోర్నమెంట్ సింగిల్స్‌లో స్నిగ్ధ, విరాజ్ విజేతలుగా నిలిచారు. శనివారం న్యూ డైమెన్షన్స్ టెన్నిస్ అకాడమీలో జరిగిన ఫైనల్స్‌లో బాలికల సింగిల్స్‌లో స్నిగ్ధ 5-7, 6-2, 6-0తో ఐశ్వర్య జాదవ్‌పై, బాలుర సింగిల్స్‌లో విరాజ్ 6-1, 6-4తో విపుల్‌పై నెగ్గి, టైటిల్స్ సాధించారు. బాలుర డబుల్స్‌లో థామస్-ప్రణవ్ జోడీ, బాలికల జోడీలో నైనిక నరేందర్‌రెడ్డి-స్నిగ్ధ జంట విజేతలుగా నిలిచారు. రాష్ట్ర టెన్నిస్ సంఘం కార్యదర్శి అశోక్ విజేతలకు ట్రోఫీలు ప్రదానం చేశారు.



లెర్నింగ్ మేళాను పరిశీలిస్తున్న కార్పొరేటర్ విజయారెడ్డి

రాజ్‌భవన్ స్కూల్‌లో లెర్నింగ్ మెటీరియల్ మేళా

బేగంపేట, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): రాజ్‌భవన్ ప్రాథమిక పాఠశాలలో లెర్నింగ్ మెటీరియల్ మేళాను ఖైరతాబాద్ కార్పొరేటర్ పి.విజయారెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని ఏడు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు తయారు చేసిన లెర్నింగ్ మెటీరియల్‌ను ప్రదర్శించారు. కార్యక్రమంలో మండల డిప్యూటీ ఐఓఎస్ వికారుద్దీన్, పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కంటోన్మెంట్ అభివృద్ధికి సహకరించండి : ఎమ్మెల్యే



సీఎం రేవంత్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న శ్రీగణేశ్

సికింద్రాబాద్, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గ అభివృద్ధికి ఎప్పటిలాగే ఇకముందు కూడా సహకరించాలని సీఎం రేవంత్‌రెడ్డికి స్థానిక శాసనసభ్యుడు ఎన్.శ్రీగణేశ్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శనివారం సీఎంను కలిసి వినతి పత్రం సమర్పించారు. నియోజకవర్గంలో అసంపూర్తిగా ఉన్న కమ్యూనిటీ హాళ్లకు అవసరమైన నిధులు కేటాయించి పూర్తి చేయాలని కోరారు. నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి, పేద ప్రజల సొంతింటి స్వప్నం సాకారం చేయాలని విజ్ఞప్తి చేశారు. మారేడుపల్లిలోని న్యూక్లబ్ స్థలం అద్దె ప్రాతిపదికన ఉన్నందున దీనిని ఫ్రీహోల్డ్ చేయాలని కోరారు. కాగా తన అభ్యర్థనకు సీఎం సానుకూలంగా స్పందించారని, సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారని శ్రీగణేష్ మీడియాకు తెలిపారు.

క్రమశిక్షణతో కష్టపడి చదవాలి

రెజిమెంటల్‌బజార్, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని కృషి చేస్తే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ అన్నారు. శనివారం రెజిమెంటల్‌బజార్‌లోని నం.1 ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు బూట్లు, బ్యాగుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుకు వచ్చిన దాతలు రెజిమెంటల్‌బజార్ కాంగ్రెస్ నాయకులు అల్లాడి గౌరిశంకర్, బాబురావ్ ముదిరాజ్, నందికంటి రవి, శ్రీనులను అభినందించారు. ఈ కార్యక్రమంలో బద్రినాథ్ యాదవ్, సంతోష్ యాదవ్, అరవింద్ యాదవ్, శ్రీనాథ్, వరలక్ష్మీ, డిప్యూటీ డీఈఓ గుండప్ప, ఉపాధ్యాయులు శాలిని, నిర్మల, సుజాత, ప్రమీల, సుప్రభ, పార్వతి, వాణి, పద్మావతి, సాగర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



అడ్డగుట్టలో కుక్కల్ని తరలిస్తున్న జీహెచ్ఎంసీ సిబ్బంది

కుక్కలను తరలించిన జీహెచ్ఎంసీ సిబ్బంది

అడ్డగుట్ట, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి) : అడ్డగుట్టలో బడికి పోదామంటే భయం, స్కూలు పిల్లల వెంటపడుతున్న కుక్కలు అనే శీర్షిక 'ఆంధ్రజ్యోతి'లో రావడంతో సికింద్రాబాద్ జీహెచ్ఎంసీ సిబ్బంది శనివారం ఉదయం అడ్డగుట్టలోని శాస్త్రినగర్ ప్రాంతంలో కుక్కల్ని తరలించేందుకు స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. దాదాపు మూడు గంటలపాటు స్పెషల్ డ్రైవ్ చేపట్టి కొన్ని కుక్కల్ని తరలించారు.

బోయినపల్లిలో కొనసాగుతున్న నిమజ్జనం

బోయినపల్లి, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి) : నాలుగు రోజుల పాటు మండపాల్లో పూజలందుకున్న గణనాథులు భక్త జనం నుంచి వీడ్కోలు అందుకుని గంగమ్మ ఒడికి చేరుకుంటున్నారు. శనివారం బోయినపల్లిలో గణేష్ నిమజ్జనం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. మరోవైపు అత్యాధునికమైన యంత్రాలతో హస్మత్‌పేట్ చెరువును శుభ్రం చేస్తున్నారు. నిమజ్జన కార్యక్రమాన్ని పోలీసులు, అధికారులు దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. బోయినపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఇప్పటివరకు ఆరు విగ్రహాలు నిమజ్జనం కాగా ఆదివారం మరిన్ని విగ్రహాలు నిమజ్జనం కానున్నట్లు ఇన్‌స్పెక్టర్ తిరుపతి రాజు తెలిపారు. ప్రతిఒక్కరూ పోలీసులకు సహకరిస్తూ నిబంధనల ప్రకారం నిమజ్జనం చేయాలని భక్తులకు విజ్ఞప్తి చేశారు.



అక్రమంగా నిర్మించిన దుకాణాలను కూల్చివేస్తున్న కంటోన్మెంట్ అధికారులు

బొల్లారం రెజిమెంటల్‌బజార్‌లో కూల్చివేతలు

తిరుమలగిరి ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): బొల్లారం రెజిమెంటల్‌బజార్‌లో కంటోన్మెంట్ స్థలంలో సుమారు పది దుకాణాలను అక్రమంగా నిర్మించడంతో సీఈఓ ఆదేశాల మేరకు శనివారం ఇంజనీరింగ్ విభాగం అధికారులు బొల్లారం పోలీసుల సహకారంతో కూల్చివేశారు. కంటోన్మెంట్ స్థలంలో అక్రమంగా నిర్మిస్తే కఠినంగా శిక్షిస్తామని అధికారులు హెచ్చరించారు. ఎలాంటి వ్యక్తులనైనా ఉపేక్షించేది లేదన్నారు. కూల్చివేతల్లో కంటోన్మెంట్ చీఫ్ ప్లానర్ ఉమాశంకర్, రాజేశ్వరరావు, క్రిష్ణకాంత్ రెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ అమిత్, జిష్ణు శ్రీనివాస్, తరుణ్, క్రిష్ణసాగర్, శివాజీ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ

రాంగోపాల్‌పేట్, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి) : నల్లగుట్టలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల(డిజిటల్ స్కూల్)లోని 364 మంది విద్యార్థులకు నిరీక్ష ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ మాధురి దుగ్గిరాల ఉచితంగా స్కూల్ బ్యాగులు, టైలు, బెల్టులు పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిన్నాబత్తిని శౌరి మాట్లాడుతూ ఇలా ప్రతి ఒక్కరూ సామాజిక సేవ తమ బాధ్యతగా గుర్తించి ముందుకు రావాలన్నారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు నిర్వాన్, మోక్ష, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

తిరుమలగిరి, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): బొల్లారం సదర్‌బజార్‌లో శుక్రవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో వైద్యులు నాగార్జున సిబ్బందితో కలిసి పలు రకాల వ్యాధులకు పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. అనంతరం సీజనల్ వ్యాధులపై అవగాహనతో పాటు ప్రతి శుక్రవారం డ్రై డేలో భాగంగా ఇంటి పరిసర ప్రాంతాలను శుభ్రపరుచుకోవాలని వైద్య సిబ్బంది సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సరిత, సూపర్‌వైజర్ జయాకర్ జేమ్స్ వైద్య సిబ్బంది బాలమణి, భాగ్య, రేణుక, సరస్వతి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జీవి బాల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ డబుల్ ధమాకా

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): అమెరికా ఫ్లాగ్ ఫుట్‌బాల్ జాతీయ చాంపియన్‌షిప్‌లో తెలంగాణ పురుషుల జట్టు వరుసగా రెండు విజయాలు సాధించింది. శనివారం సికింద్రాబాద్‌లోని జింఖానా మైదానంలో జరిగిన ఈ పోటీల్లో తొలి మ్యాచ్‌లో తెలంగాణ 20-12తో మహారాష్ట్రపై, రెండో మ్యాచ్‌లో తెలంగాణ 14-6తో ఉత్తరప్రదేశ్‌పై గెలిచాయి. మహిళల విభాగంలో తెలంగాణ జట్టు 0-24తో ఉత్తరప్రదేశ్ చేతిలో ఓడగా, ఆంధ్రప్రదేశ్‌తో మ్యాచ్‌ను 6-6తో సమం చేసుకుంది.

గుర్తుతెలియని వ్యక్తి ఆత్మహత్య

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి) : వ్యక్తిగత కారణాలతో ఓ గుర్తుతెలియని వ్యక్తి రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్న ఘటన సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో జరిగింది. శనివారం సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో గుర్తుతెలియని 50 ఏళ్ల వ్యక్తి రైలుకింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని, మృతదేహాన్ని గాంధీ మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



బోయినపల్లి పోలీస్‌స్టేషన్ వద్ద రాణాప్రతాప్ యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన సీపీ సీవీ ఆనంద్, డీసీపీ రశ్మిత పెరుమాళ్, బేగంపేట ఏసీపీ గోపాల కృష్ణమూర్తి తదితరులు



బోయినపల్లి 1వ వార్డులో ఏర్పాటు చేసిన గణపతి మండపంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి ప్రత్యేక పూజలు



అడ్డగుట్ట ఇందిరాలక్ష్మినగర్‌లో భిక్షపతి గౌడ్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం

భక్తిశ్రద్ధలతో గణేశ్ నవరాత్రోత్సవాలు



ఖైరతాబాద్‌లో వినాయకుని వద్ద పూజలు చేసిన బౌద్ధనగర్ డివిజన్ కార్పొరేటర్ కంది శైలజ తదితరులు

సీతాఫల్‌మండి, బౌద్ధనగర్ డివిజన్లలో గణేశ్ నవరాత్రోత్సవాలు నాలుగో రోజున ఆయా మండపాల వద్ద నాయకులు, స్థానిక ప్రజలు భక్తిశ్రద్ధలతో పూజలు చేస్తున్నారు. బౌద్ధనగర్ డివిజన్ కార్పొరేటర్ కంది శైలజ, శ్రీకాంత్ దంపతులు ఖైరతాబాద్ గణేశ్‌ను దర్శించుకుని పూజలు చేశారు. గణేశ్ కమిటీ సభ్యుడు జి.చంద్రశేఖర్(చందూ) కార్పొరేటర్‌ను ఘనంగా సత్కారించారు. అలాగే బోయినపల్లి, అడ్డగుట్ట, రెజిమెంటల్‌బజార్ తదితర ప్రాంతాల్లో గణేశ్ మండపాల వల్ల పూజలు నిర్వహించారు.

బౌద్ధనగర్, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి)



ఇందిరానగర్‌కాలనీలో వినాయకుడి వద్ద పూజలు చేసిన నిజామాబాద్ అర్బన్ శాసనసభ్యుడు ధనపాల్ సూర్యనారాయణ గుప్తా



కంటోన్మెంట్ 6వ వార్డు పరిధిలోని వాణీ కాన్వెంట్ వద్ద ఏర్పాటు చేసిన గణపతి మండపంలో శనివారం కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్, జంపన ప్రతాప్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

- బోయినపల్లి, ఆంధ్రజ్యోతి




తుకారాంగేట్ పోలీస్‌స్టేషన్ పక్కన లంబాడి బస్తీలో బీజేపీ ఎస్టీ విభాగం ఉపాధ్యక్షురాలు వసంత రాజు నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడికి తుకారాంగేట్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్ రెడ్డి, ఎస్సై కిరణ్ కుమార్‌లు పూజలు చేశారు.

- అడ్డగుట్ట, ఆంధ్రజ్యోతి

నగరంలో తొలిసారిగా వినాయకుడి లేజర్‌షో

నగరం నలుమూలల నుంచి భారీసంఖ్యలో మండపానికి వస్తున్న భక్తులు

బౌద్ధనగర్, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): గణేశ్ నవరాత్రోత్సవాల్లో భాగంగా సికింద్రాబాద్ నియోజకవర్గం వారాసిగూడ ఇందిరానగర్‌కాలనీ రోడ్డు నెంబర్-3లో నేతాజీ షాప్స్ అండ్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన లేజర్ షో వినాయకుడు భక్తులను ఆకట్టుకుంటున్నాడు. నేతాజీ షాప్స్ అండ్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నవరాత్రోత్సవాలు యాభై సంవత్సరాలు పూర్తైన సందర్భంగా మండపంలో 17 అడుగుల భారీ విగ్రహాన్ని ఏర్పాటుచేసి వినాయకుడిపై లేజర్‌షో పడేలా ప్రత్యేక ఆకర్షణగా ఏర్పాటు చేశారు. మొట్టమొదటిసారిగా వినాయకుడిపై లేజర్ పడేటప్పుడు బ్యాక్‌గ్రౌండ్‌లో మ్యూజిక్ ఏర్పాటు చేయటం, విగ్రహం వెనకు వివిధ దేవుళ్ల రూపాలు రావటంతో భక్తులు కేరింతలు కొడుతున్నారు. సోషల్‌మీడియాలో లేజర్‌షో వినాయకుడిపై విస్తృతంగా ప్రచారం జరగటంతో హైదరాబాద్‌తో పాటు తెలంగాణలో పలు ప్రాంతాల నుంచి లేజర్‌షోలో వినాయకుడిని చూడటానికి భారీగా భక్తులు వస్తున్నారు. మధ్యాహ్నం రెండుగంటల నుంచి రాత్రి పదకొండు గంటల వరకు ఈ లేజర్‌షో ప్రదర్శనను నిర్వహిస్తున్నారు. తాము గణపతిని పెట్టి యాభై సంవత్సరాలు పూర్తైన సందర్భంగా ప్రత్యేకంగా గణనాథుడిని చూపించేలానే ఉద్దేశ్యంతో ముంబాయి నుంచి లేజర్ షోను తెప్పించామని కమిటీ నిర్వాహకుడు రోహిత్ తెలిపారు.



లేజర్‌షో లైటింగ్‌లో గణనాథుడు

అడ్డగుట్టలో సీపీ ఆకస్మిక తనిఖీ



అడ్డగుట్టలో వినాయక మండపం వద్ద సీపీ ఆనంద్‌తో ముస్లిం పెద్దలు

అడ్డగుట్ట, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి) : నార్త్‌జోన్ పరిధిలోని తుకారాంగేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం రాత్రి నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ అడ్డగుట్ట మజీద్ వద్ద ఆకస్మిక తనిఖీ చేశారు. ముస్లింలు నివసించే ప్రాంతంలో వినాయక మండపం వద్ద దాదాపు 15 నిమిషాల పాటు కూర్చొని ఈ బస్తీలో ఎవరు ఉంటారు, మండప నిర్వాహకుల గురించి ఆరా తీశారు. ఇది సాధారణ తనిఖీయేనని ఆయన తెలిపారు. అంతకు ముందు నార్త్‌జోన్ పరిధిలోని పలు పోలీస్‌స్టేషన్ల ప్రాంతాల్లో పర్యటించి అనంతరం అడ్డగుట్ట మజీద్ వద్దకు చేరుకున్నారు. సీపీతోపాటు నార్త్‌జోన్ డీసీపీ రశ్మీ పెరుమాల్, గోపాలపురం ఏసీపీ సుబ్బయ్య, తుకారాంగేట్ సీఐ శ్రీకాంత్ రెడ్డిలతో పాటు ఎస్సైలు ఉన్నారు.

సీపీని కలిసిన ముస్లింలు..

అడ్డగుట్ట మజాద్ వద్ద ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద వచ్చిన సీపీ ఆనంద్‌ను మజీద్ ముస్లీం పెద్దలు మర్యాదపూర్వకంగా సీపీతో కరచాలనం చేసి ఫొటోలు దిగారు. ఇక్కడ అంత ప్రశాంతంగానే ఉంటుందని ముస్లీం సోదరులు తెలిపారు.



వినాయకుడి పూజలు చేస్తున్న ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్

ఘనంగా నిమజ్జన వేడుకలు

తిరుమలగిరి ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): వినాయక ఉత్సవాల్లో భాగంగా బొల్లారం పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన గణేశునికి ఇన్‌స్పెక్టర్ సీహెచ్ శ్రీనివాస్, ఎస్సైలు శనివారం పూజలు చేశారు. అనంతరం శామీర్‌పేటకు నిమజ్జనానికి తరలించారు.



నల్లగుట్ట ఉర్దూ మీడియం పాఠశాల హెచ్ఎంకు టాయిలెట్ క్లీనింగ్ మెషిన్‌ను అందజేస్తున్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

విద్యావ్యవస్థకు కేటాయించిన బడ్జెట్ సరైనది కాదు : ఎంపీ కిషన్‌రెడ్డి

రాంగోపాల్‌పేట్, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): విద్యా వ్యవస్థ కోసం కేటాయించిన బడ్జెట్ సరైనది కాదని, గతంలో మాదిరిగానే విద్య కోసం బడ్జెట్‌ను కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం రాంగోపాల్‌పేట్ డివిజన్ పరిధిలోని ఆదయ్య మెమోరియల్ ఉన్నత పాఠశాల, కళాసీగూడ ప్రభుత్వ ఉన్న పాఠశాల, పార్క్‌లేన్‌లోని ప్రాథమిక పాఠశాల, నల్లగుట్ట ఉర్దూ మీడియం ఉన్నత పాఠశాల, ఆర్పీ రోడ్డులోని ఆర్యసమాజ్ పాఠశాలలోని మూత్రశాలలను శుభ్రం చేసే యంత్రాన్ని స్థానిక కార్పొరేటర్ చీర సుచిత్రతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు మెరుగుపర్చాలని, శిధిలావస్థలో ఉన్న భవనాలను పునరుద్ధరించి ప్రమాదాలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అలాగే పాఠశాలల్లో మూత్రశాలలు ఉన్నప్పటికీ శుభ్రపరిచే వ్యవస్థను కూడా ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు చీర శ్రీకాంత్, డిప్యూటీ ఐఓఎస్ గుండప్ప, ఆయా పాఠశాలల ప్రధానాధ్యాపకులు కోమల్ల నారాయణ రెడ్డి, జయచందర్, ఉపాధ్యాయులు, బీజేపి కార్యకర్తలు పాల్గొన్నారు.

అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ ఆందోళన

- తార్నాక చౌరస్తాలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం

తార్నాక, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి) : కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ ప్రధాని నరేంద్ర మోదీ మాతృమూర్తిపై చేసిన అనుచిత వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ వ్యాఖ్యలను నిరసిస్తూ బీజేపీ సికింద్రాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి మేకల సారంగపాణి ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు శనివారం తార్నాక చౌరాస్తాలో రాహుల్ దిష్టిబొమ్మను దహనం చేసి, నిరసనను వ్యక్తం చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తార్నాక ప్రధాన రహదారిపై ఆందోళన చేస్తున్న బీజేపీ నాయకులు, కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేసి ఓయూ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

ఈ సందర్భంగా మేకల సారంగపాణి మాట్లాడుతూ ఉత్తరప్రదేశ్, బీహార్‌లో ఓట్ల కోసం రాహుల్ ప్రధానిని మానసికంగా దెబ్బతీసే విధంగా చేసిన అనుచిత వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకుని బేషరతుగా క్షమాపణలు చెప్పాలని, లేని పక్షంలో తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కన్నట్ల హరి, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ వెంకటేశ్ గౌడ్, ఉపాధ్యక్షుడు రాచమల్ల కృష్ణమూర్తి, కార్యదర్శి మలికంటి వీరన్న, ప్రకాష్ గౌడ్, కన్నాబీ రామ్, పోచయ్య యాదవ్, ప్రభుగుప్తా, తార్నాక డివిజన్ అధ్యక్షుడు ఉపేందర్ యాదవ్, శారదా మల్లేష్, కరుణాకర్, ఆకుల శ్రీనివాస్, గణేష్ ముదిరాజ్, ఆకారం రమేష్, నీలం శ్రీనివాస్ ముదిరాజ్, అనిత తదితరులు పాల్గొన్నారు.



తార్నాక చౌరాస్తాలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీజేపీ నాయకులు, కార్యకర్తలు

పెట్టుబడిదారులకు అవగాహన శిబిరం

రాంగోపాల్‌పేట్, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి) : పెట్టుబడులు పెట్టేటప్పుడు జాగురుకతతో ఉండాలని ఐఈపీఎఫ్ఏ సంయుక్త కార్యదర్శి, కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సీఈఓ అనితా షా అకెళ్ల అన్నారు. శనివారం సికింద్రాబాద్ హర్యణ భవన్‌లో సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా(సెబి) ఆధ్వర్యంలో పెట్టుబడుదారుల అవగాహన శిబిరాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆమె సెబీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు జీవన్ సోన్పరోటే, సునీల్ జయవంత్ కదమ్, ఐఈపీఎఫ్ఏ జనరల్ మేనేజర్ లెఫ్టినెంట్ కల్నల్ ఆదిత్య సింహా, సెబీ జనరల్ మేనేజర్ బినోద్ శర్మలతో పాటు సీడీఎస్ఎల్ రూపొందించిన ఇన్వెస్టర్ గైడ్‌ను ఆవిష్కరించారు. ఈ సదస్సుకు పలువురు విద్యార్థులు, స్టార్టప్ వ్యవస్థాపకులు, రిటైల్ ఇన్వెస్టర్లు, కార్పొరేట్ నిపుణులు పాల్గొన్నారు.

మోడరేటర్ రూబెన్ మార్క్‌కు సత్కారం

సికింద్రాబాద్, ఆగస్టు 30(ఆంధ్రజ్యోతి): వందలాది మంది క్రైస్తవ మత పెద్దలు, క్రైస్తవ సంస్థల ముఖ్య ప్రతినిధులు ఒక్క చోటకు చేరారు. క్రైస్తవుల అభ్యున్నతి, క్రైస్తవ సంస్థల ద్వారా మరింత సమాజ సేవలు అందించడంపై చర్చించుకున్నారు. సీఎస్ఐ తెలంగాణ అధిపతి మోడరేటర్ రూబెన్ మార్క్ దక్షిణ భారత అధిపతిగా నియమితులైన సందర్భంగా శనివారం సికింద్రాబాద్ వెస్లీ చర్చిలో సత్కార సభ ఏర్పాటు చేశారు. ఈ సత్కార సభ సీఎస్ఐ, క్యాథలిక్, ప్రొటెస్టెంట్, పెంథకోస్ట్ తదితర క్రైస్తవ సంస్థల ప్రముఖులను, మత పెద్దలను ఒక దగ్గరకు చేర్చింది. వారంతా కలిసి కట్టుగా మోడరేటర్ రూబెన్ మార్క్‌ను పూలమాలలు, దుశ్శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. మాజీ ఎమ్మెల్సీ డి.రాజేశ్వర్‌రావు, సెయింట్ మేరీస్ రిహాబిలిటేషన్ (క్రిస్టియన్) యూనివర్సిటీ చైర్మన్ డాక్టర్ కే.వి.రావు, క్రైస్తవ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్, బిషప్ గొల్లపల్లి జాన్, బిషప్ అలెక్స్, బాప్టిస్ట్ చర్చిల అసోసియేషన్ అధ్యక్షుడు సిల్వెస్టర్, పెంథకోస్ట్ చర్చిల అధిపతి దీవన్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకథ పుస్తకం అందజేత



హరియాణా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ శనివారం తన నివాసంలో ఆయన ఆత్మకథ 'ప్రజల కథ నా ఆత్మకథ' పుస్తకాన్ని సికింద్రాబాద్, మహంకాళి జిల్లా అధికార ప్రతినిధి శారదా మల్లేష్ దంపతులకు అందజేస్తున్న దృశ్యం

- చిలకలగూడ, ఆంధ్రజ్యోతి

ఈ నీళ్లు తాగి చావమంటారా?

- జలమండలి అధికారులపై మహిళల ఆగ్రహం
- రేపు ఎమ్మెల్యే పద్మారావు కార్యాలయం వద్ద ధర్నా



తాగునీటి మ్యాన్‌హోల్‌లో డ్రైనేజీ మురుగు

అడ్డగుట్ట, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి) : అడ్డగుట్ట ఎ-సెక్షన్‌లో తాగునీటి మ్యాన్‌హోల్‌లో ఏరులై పారుతున్న డ్రైనేజీ మురికి నీరు, ఈ నీళ్లు తాగి చావమంటారా అని జలమండలి అధికారులపై మహిళలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అడ్డగుట్ట బస్టాపు పక్కనే ఉన్న ఎ-సెక్షన్‌లో తాగునీటి మ్యాన్‌హోల్‌లో డ్రైనేజీ మురుగు అని గత ఏడాది ఆంధ్రజ్యోతిలో ప్రచురితం కావడంతో అప్పటికప్పుడు మారేడుపల్లి జలమండలి ఏఈ స్రవంతి, ఏజీఎం విద్యాసాగర్‌లు హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకుని కొత్త పైప్‌లైన్ ఏర్పాటు చేస్తామని చెప్పి సరిగ్గా ఏడాది అవుతుంది. అయినా ఇప్పటివరకు సమస్య పరిష్కారం కాలేదని బస్తీ మహిళలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై జలమండలి అధికారులకు చెప్పినా ఇంతవరకు పట్టించుకోలేదని, సోమవారం ఉదయం సీతాఫల్‌మండలిలో సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు కార్యాలయం వద్ద భారీ ఎత్తున ధర్నా చేస్తామని బస్తీ మహిళలు తెలిపారు.

రైల్వే పెన్షనర్లకు సౌకర్యాలు కల్పించాలి

చిలకలగూడ, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): పెన్షనర్స్‌కు మెరుగైన వైద్య సౌకర్యాలు కల్పించాలని ఆల్ ఇండియా రిటైర్డ్ రైల్వేమెన్ ఫెడరేషన్ ప్రతినిధులు డైరెక్టర్ జనరల్(రైల్వే సర్వీసెస్)జగదీష్‌చంద్రకు లాలాగూడ కేంద్రీయ రైల్వే ఆస్పత్రిలో శనివారం వినతిపత్రం సమర్పించారు. అత్యవసరమైన మందులు అన్నివేళలా అందుబాటులో వుంచాలని, ఎంఆర్ఐ మెషీన్ ఏర్పాటుచేయాలని, జనరిక్ మెడిసెన్ అవుట్‌లెట్ ఏర్పాటు, డయాలసిస్ యూనిట్ అభివృద్ధి చేయాలని, లోకల్ పర్చేజ్ తగ్గించాలని, పారా మెడికల్ ఉద్యోగుల సంఖ్య పెంచాలని, ఆస్పత్రిలో వైద్య సేవలందిస్తున్న ఫెడరేషన్ ప్రతినిధులకు గుర్తింపు కార్డులు అందజేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు ఎస్. శ్రీధర్, జోనల్ కార్యదర్శి పి.యుగంధర్, సుధాకర్‌రావు, బాబురావు, పూర్ణారావు, తదితరులు పాల్గొన్నారు.